పేదలకు న్యాయం చేయండి జగనన్న

2



ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు





ఆదివారం 15 అక్టోబర్ 2023 పేజీలు : 6

# చంద్రబాబు వస్తే.. రాష్ట్రానికి దరిద్రమే

- నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి
- కోటిన్నర నిధులతో వైఎస్ఆర్ నగర్ అభివృద్ధి
- మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తేనే రాష్ట్రం సుభిక్షం
- అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదు
- వైయస్సార్ నగర్ అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక సిద్ధం

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** 2024 ఎన్నికల్లో పొరపాటున రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తే మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దరిద్రం పట్టుకుంటుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జ్ శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని వైయస్సార్ నగర్ 30 డివిజన్లో కోటి రూపాయల నిధులతో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు కూడా సమాన ప్రాతిపదికన పరుగులు తీస్తున్నాయని ఎంపీ ఆదాల వ్యాఖ్యానించారు. వైయస్సార్ నగర ప్రాంతానికి మరో కోటిన్నర నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎంపీ ప్రజలకు సూచించారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి

..మిగతా 2 లో





- చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాటం
- పులి మీద స్వారీ చేసినట్టే
- రాష్ట్రంలో చరమాంకానికి చేరుకున్న వైసిపి దురాగతాలు
- వేగం పుంజుకుంటున్న దొంగ ఓట్ల చేర్పుల ప్రక్రియ
- ఎమ్మెల్యే ఒత్తిడితో ఇబ్బందులు పడమన్న అధికారులు
- అడ్డదారిన నడుచుకొనే ఏ ఒక్క అధికారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు
- అధికారులారా! తప్పుడు పనులతో ముప్పు తెచ్చుకోవద్దు.
- వైసిపి దురాగతాలతో శాంతి భద్రతలు లోపించే ప్రమాదం.
- తాయిలాలకు తల ఊపే సమయం దాటి పోయింది.
- ఎమ్మెల్యే స్వర్ధంతోనే 2021 వరదల్లో పుదిపట్లకు ప్రమాదం
- 2024లో ఎన్నికలలో చంద్రగిరిలో ఎగరబోయేది పసుపు జెండానే

# జగన్‌ది.. కుట్ర.. అరాచక పాలన

**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కుట్ర అరాచకంతో కలగలిపి జగన్ పాలన సాగిస్తున్నారని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ప్రజలందరికీ తెలియ చెప్పటానికి తిరుపతి రూరల్ మండలం పుదిపట్లలో ఇంటింటికి శనివారం మీ ఇంటికి మీ పులివర్తి నాని, "బాబుతో నేను" కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామానికి చేరుకున్న పులివర్తి నానికి నాయకులు, కార్యకర్తలు పూల వర్షంతో బాణాసంచ పేలుళ్లతో

..మిగతా 2 లో

జెండా పండగను శాంతియుతంగా జరపాలి

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు తప్పవు
- గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి
- ట్రాఫిక్ నియంత్రణ కు సర్వం సిద్ధం
- ఉత్సవ నిర్వణకు 300మంది పోలీస్ బందో బస్తు

2



ప్రజాప్రశ్న
ఆదివారం 15 అక్టోబరు 2023

# చంద్రబాబు వస్తే రాష్ట్రానికి దరిద్రమే

**(మొదటిపేజీ తరువాయి)**

లుపునిచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో చర్చించి అత్యధిక నిధులను తీసుకొస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. వైఎస్ఆర్ నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అందుకు తగిన విధంగా మాస్టర్ ప్లాన్ రూపొందించామని ఎంపీ ఆదాల తెలిపారు. గతంలో తాను ఇన్చార్జిగా ఉన్నప్పుడు వైఎస్ఆర్ నగర్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి కంటే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తాను ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన ఏడు నెలల్లోనే 150 కోట్ల రూపాయలు నిధులతో నెల్లూరు నియోజకవర్గంలో అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలు జరుగుతు న్నాయని ఎంపీ ఆదాల పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమం అనేవి రెండు కూడా సమాన ప్రాతిపదికన పరుగులు తీస్తున్నాయని ఎంపీ ఆదాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పొట్లూరి స్రవంతి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 30వ డివిజన్ కార్పొరేటర్ కూకాటీ ప్రసాద్ రావు, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య,జిల్లా వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్ కుమార్ రెడ్డి, జిల్లా వైస్సార్సీపీ మహిళ అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, మూలే విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ ఎస్ కే సత్తార్, తాళ్లూరి అవినాష్, కో- అప్షన్ సభ్యులు నూనె మల్లికార్జునయాదవ్, సయ్యద్ మొబినా, జడ్పీటీసీ మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి షేక్ రియాజ్, జిల్లా వైస్సార్సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, జిల్లా ఈసీ సభ్యులు సీహెచ్ సూరిబాబు,క్లస్టర్స్ అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, బెజవాడ మేఘనాథ్ సింగ్, టీవీయస్ కమల్, సీనియర్ వైస్సార్సీపీ నాయకులు కొండా సాయికుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, పొట్లూరి జయవర్ధన్, కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, యాకసిరి శరత్ చంద్ర, ముత్తాంగి రామయ్య, తురక సూరిబాబు, కంతర్ ఆలీ, మైపాడు అల్లాబక్షు, పుల్లూరు చంద్రమౌళి, షేక్ ఖలీల్, నాయబ్ రసూల్, ఖాదర్ మస్తాన్, మహిళా నాయకురాల్లు ముంగమూరు భార్గవిరెడ్డి, నందూరి హరిత రెడ్డి, షేక్ రసూల్, రాచర్ల వెంకట కుమార్, వంశీ 30వ డివిజన్ వైఎస్ఆర్పిపి కార్యకర్తలు, నాయకులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జగన్‌ది.. కుట్ర.. అరాచక పాలన

**(మొదటిపేజీ తరువాయి) :**

అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు పడుతూ తమ అభిమాన నాయకుడిపైన పూల జల్లు కురిపించారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో జరుగుతున్న కుళ్ళు రాజకీయాలను, జగన్ కపటబుద్ధిని వివరిస్తూ, కరపత్రాలు అందిస్తూ నాని నాయకులతో కలిసి ముందుకు సాగారు. ఒక్క అవకాశం పేరుతో వచ్చిన నక్కజిత్తుల జగన్ మాటలకు మోసపోయి ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు నానికి తెలిపారు. గతంలో జరిగిన పొరబాటును ఇక జరగనివ్వమని రాబోయే ఎన్నికలలో టిడిపికి ఓట్లేసి గెలిపిస్తామని ప్రజలు నానికి హామీ ఇచ్చారు. ఒక్క పొరపాటుతో ఒక తరం వెనుకబాటుకు గురి అయ్యిందంటూ పలువురు నాని ముందు తమ ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చని గ్రామాలలో కులం, వర్గం పేరుతో వైసిపి వారు చిచ్చులు పెట్టారని పలువురు వాపోయారు. అనంతరం నాని మాట్లాడుతూ జగన్ అండ్ కో వైసిపి శాడిస్టులు చంద్రబాబు నాయుడు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని అది పులి పైన స్వారీ చేయడమేనని వారికి అర్థం కావటంలేదన్నరు. చంద్రబాబు నాయుడు అంటే భావితరాల భవిష్యత్తుకు వ్యూహకర్తని తెలిపారు. వైసిపి అనుసరిస్తున్న దురాగతాలతో రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ కోర్టులను తప్పుదారి పట్టిస్తూ న్యాయమూర్తులను కన్ఫ్యూజ్ చేస్తూ తగుదునమ్మా అంటూ నంగనాచి మాటలు చెబుతున్నా జగన్ పాలన చరమగీతం పాడాలి.

## తాయిలాలకు తలలు ఊపే సమయం దాటిపోయింది

చంద్రగిరి నియోజకవర్గం లో తాయిలాలు ఇస్తే తలలు ఊపే సమయం దాటిపోయిందని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, ఆక్రమణదారులకు ఎప్పుడు బుద్ధి చెబుదామా, అంటూ కండ్లల్లో ఒత్తులు వేసుకొని ప్రజలు ఎదురుచూస్తున్నారని పులివర్తి నాని చెప్పారు. ప్రజల నుంచి దోచుకున్న సొమ్మునే తిరిగి తాయిలాల రూపంలో ప్రజలకే ఇస్తుండడం ఇప్పటికే అందరూ తెలుసుకున్నారని వివరించారు. స్వార్థంతో పుదిపట్ల చెరువు కలుజును మూసివేసి పుదిపట్ల గ్రామానికి ముంపు ప్రమాదం కల్పించిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి కే దక్కుతుంది. ఆనాడు దేవుడు ప్రజల వైపు ఉండబట్టి సరిపోయింది కానీ, లేకుంటే పుదిపట్ల వాసులు ఎంతో ప్రమాదానికి గురి అయి ఉండేవారని గుర్తు చేశారు. నీటి వనరుల కోసం పెద్దలు ఏర్పాటు చేసిన చెరువులను ఆటల కోసమంటూ ఆక్రమించుకుంటున్న ఆకతాయి చేష్టలను ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో రోజురోజుకు దొంగ ఓట్ల చేర్పుల ప్రక్రియ కొత్త పుంతలు తొక్కుతున్నదని వివరించారు. గెలుపంతా దొంగ ఓట్లతోనే అన్నట్లు ఎమ్మెల్యే చెవిరెడ్డి పలువురు అధికారుల పైన ఒత్తిడి తెచ్చి టిడిపికి ఓట్లు పడే గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సదూర ప్రాంతాలకు మార్చి వేశారు. ఈ అటవీక, బలవంతపం ప్రక్రియ ఎక్కువ రోజులు కొనసాగదు అన్నారు . వైసిపి ఒత్తిడితో అధికారులు చేపట్టిన అప్రజాస్వామిక చర్యలకు వారే బలిఅవతారని హెచ్చరించారు. వైసిపి అరాచకానికి తోడు అవుతున్న అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా చంద్రగిరి కోట పైన 2024లో ఎగిరేది పసుపు జెండానేనని ఇందుకోసం అందరం అహర్నిశలు కంకణబద్ధులై పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, యువత, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# జండా ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణంలో జరిగే శ్రీ ఆంజనేయ స్వామి జెండా ఉత్సవాల ను శాంతియుతంగా ప్రజలు జరుపుకోవాలని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. శనివారనాడు సాయంత్రం గూడూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ మాట్లాడుతూ జెండా ఉత్సవాల్లో ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జెండా నిర్వహణకు గూడూరు పట్టణంలో 300 మంది పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేశామన్నారు.ముఖ్యంగా ముందస్తు లో భాగంగా పట్టణంలో కరణాల వీధి,తూర్పు వీధి, గమళ్ళ పాలెంలో ఒక సీఐ,ఒక ఎస్సై 10 మంది పోలీస్ లను ఏర్పాటు చేశామన్నారు.పాదచారులకు,



ద్విచక్ర వాహన దారులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా నియంత్రణా చర్యల్లో భాగంగా శాధుపేట సెంటర్,సంగం థియేటర్,రైల్వే స్టేషన్ మీదుగా దారి మళ్లించామన్నారు.ప్రజలు పోలీస్ వారి నిబంధనలు పాటించి జెండా ఉత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో రూరల్ సీఐ దశరదరామారావు, ఒకటో పట్టణ సీఐ హజరత్ బాబులు ఉన్నారు.

# పేదలకు న్యాయం చేయండి జగనన్న

- అన్నా జగనన్న పేదలకు అన్యాయం చేస్తున్నారు
- కడుపు నింపుకుంటున్న పెత్తందారులు అధికారులు
- మన తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో
- బడుగు బలహీన వర్గాల ఆవేదన
- నిరుపేదలైన తమకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నాకు దిగిన ఎస్టీలు




**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తట్టలల్లి. బుట్టలల్లి.ఉండేందుకు నివాసం లేక అల్లాడుతున్న ఎస్టీల కోసం ప్రభుత్వం కేటాయించిన వైనం.. రేణిగుంట సమీపంలోని చెంగారెడ్డిపల్లి ఎస్టీ కాలనీ సమీపంలో జరుగుతోంది కానీ అధికారులు ఆ స్థలాలు కబ్జాలు గురవుతున్న నిమ్మకు నీరు ఎత్తుతున్నట్టు వ్యవహరిస్తున్న వైనం .ఇందులో ఎక్కువ మందికి ఇంటి స్థలాలు లేవు. తమకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పలుమార్లు ఎస్టీలు ప్రభుత్వ అధికారులను వేడుకున్నారు. అయినా అధికారులు కరుణ చూపలేదు కదా..అందులోని ప్రవేశించిన వారిపై అధికార జులుం ప్రదర్శించారు. అయితే ఈ భూములు హైవే కి పక్కన ఉండడంతో కొంతమంది అధికార పార్టీ నాయకులు అధికారులను మచ్చిక చేసుకుని ఇండ్లు నిర్మిస్తున్నారని ఎస్టీలు వాపోతున్నారు. ఈ స్థలంలో ఒక్కో జాగా ఐదు లక్షల చొప్పున సుమారు 100 ప్లాట్లు అమ్ముకున్నారని, అయినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పక్కనే ఉన్న మాకు మాత్రమే ఇంటి స్థలాలు కేటాయించిన అధికారులు ఇతరులు ప్రభుత్వ భూమిని అమ్ముకుంటుంటే ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని ప్రశ్నిస్తున్నారు. ఈ స్థలాలు అమ్మి సుమారు ఐదు కోట్ల రూపాయల వరకు చేతులు మారాయని అంటున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు స్పందించి ఆక్రమణ దారుల నుండి ప్రభుత్వ భూమికి కాపాడలని కోరుతున్నారు. ఇంటి స్థలం కూడా లేని అర్హులైన పేదలకు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పేదలకు ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు ఏమేరకు స్పందించి పేదలకు న్యాయం చేస్తారో వేచి చూద్దాం. కొసమెరుపు ఏంటంటే ఈ ఎస్టీలకు స్మశానంకు సైతం స్థలం లేకపోవడం గమనార్హం. ఉన్నా ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో ఉందని వారు వాపోతున్నారు. ఎస్టీలు తమకు న్యాయం జరిగేంత వరకు రేపు అక్కడ దీక్షకు పూనుకుంటామని గ్రామస్తులు మన తిరుపతి ప్రెస్ క్లబ్ సమావేశంలో తెలియపరిచారు.. ఈ మీడియా సమావేశం లో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న ఆదివారం 15 అక్టోబరు 2023



# వివిధ రాష్ట్రాల నుంచి ప్రజాపిత బ్రహ్మకుమారి సిస్టర్స్

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 40 మంది ప్రజాపిత బ్రహ్మకుమారి సిస్టర్ వీరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు శ్రీనివాసులు స్వాగతం పలికారు అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను అందచేశారు .ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో శ్రీకాళహస్తి ఆలయం

- కరెంటు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్న భక్తులు
- ఆలయంలో నిలిచిపోయిన రాహుకేతు పూజలు



**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అమావాస్య పురస్కరించుకొని రాహు కేతు పూజల కోసం శ్రీకాళహస్తి ఆలయానికి పోటెత్తిన భక్తులు అందున రెండవ శనివారం కావడంతో విద్యుత్ శాఖ అధికారులు కరెంటును నిలిపివేయడంతో ఆలయంలో విద్యుత్ సమస్య తలెత్తింది ఆలయంలో ఉన్న జనరేటర్ పనిచేయకపోవడంతో దాదాపు గంటసేపు ఆలయం అంధకారంలోకి వెళ్లిపోవడం అప్పటికే రాహుకాలంలో రాహు కేతు పూజలు నిర్వహిస్తున్న భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది దీంతో భక్తులు సెల్ ఫోన్ లో ఉన్న లైట్లు వేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అయితే రాహు కేతు పూజ కోసం క్యూ లైన్ లో వేచి ఉన్న భక్తులను లోపలికి అనవసరించకపోవ డంతో ఒకసారి గా ఆలయ అధికారులపై గొడవకు దిగడం జరిగింది దీంతో చేసేదేమీ లేక కొంతమంది భక్తులు వేణు తిరిగి వెళ్లిపోవడం జరిగింది

# ఘనంగా బౌద్ధ దమ్మ దీక్షోత్సవం



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అంబేద్కర్ ధర్మ పోరాట సమి తి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తూపిలి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం నాయుడుపేట పాత బస్టాండ్ ఆవరణంలో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద 67వ బౌద్ధ దమ్మ దీక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1935 మే 13న మహారాష్ట్రలోని యోలా వద్ద జరిగిన మహాసభలో బాబాసాహెబ్ అంబేద్కర్ “నేను హిందువుగా జన్మించాను అది నా చేతుల్లో లేనిది కానీ హిందువుగా మరణించను”అని ప్రకటన చేశారని గుర్తు చేశారు. 1956 అక్టోబర్ 14న మహారాష్ట్రలోని నాగపూర్ లో ఆరు లక్షల మంది తన అనుమాయులతో సామూహిక బౌద్ధ ధర్మాన్ని అంబేద్కర్ సేకరించారని తెలిపారు. అప్పటినుంచి ప్రతి అక్టోబర్ 14న అంబేద్కర్ బుద్ధిష్ట డే గా బహుజనులు జరుపుకుంటున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బీసీలు మానసిక విమోచన కోసం, సాంస్కృతిక సమైక్యత కోసం బౌద్ధం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.

# చంద్రబాబు నాయుడు పక్షానే ప్రజలు

- మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్

**రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు బనాయించినా రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పక్షానే నిలుస్తారని తెదేపా సీనియర్ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్.అన్నారు.సెంట్రల్ జైల్లో ఉన్న బాబు ఆరోగ్య పరిస్థితిపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఆయనకు ఏమైనా హాని జరిగితే ముఖ్యమంత్రిదే బాధ్యత అని హెచ్చరించారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించినా చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీయలేర న్నారు. రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు విడ నాడి ఆయనను బేషరతుగా విడుదల చేయాల న్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా అంతిమ విజయం చంద్రబాబునే వరిస్తుందన్నారు.చంద్రబాబు ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ విడుదల చేయాలి.వైసీపీ పార్టీ నాయకులు చంద్రబాబు అనారోగ్యంపై చులకనగాస్పందించడం సరికాదు.ప్రభుత్వ వ్యతిరేకత, టీడీపీ మినీ మేనిఫెస్టోతో ఖంగుతిన్న జగన్.ప్రజాదరణ కోల్పోయి, ఇక ఓటమి తప్పదనే చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు.**

**34 రోజులు పాటు జైల్లో ఉన్నా.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.దృఢమైన విశ్వాసంతోనే చంద్రబాబు.**
**రాబోయే ఎన్నికల్లో వైకాపా అడ్రస్ గల్లంతు ఖాయం.**
**-ప్రపంచమంతా చంద్రబాబు ఆరోగ్య మీద ఆందోళన చెందుతున్నారు.**

**టీడీపీ శ్రేణులు పిలుపునిస్తున్న నిరసనలలో ప్రజలు భాగస్వామ్యం కావడమే ఇందుకు నిదర్శనం. చంద్రబాబుపై కక్షసాధింపుని ప్రజలు స్పష్టంగా గుర్తించారు.సరైన సమాధానం ఎన్నికల్లో ఓట్లతో చెప్పడం ఖాయమన్నారు.**



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తెదేపా అధినేత చంద్రబాబునాయుడిని అక్ర మంగా అరెస్టు చేసి కారాగారంలో పెట్టినప్పట్నుంచి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోం దని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్. ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనను ఇబ్బందులకు గురి చేయడం అమానవీయమని ప్రభుత్వాన్ని ఆక్షేపి స్తున్నారు. వైకాపా ప్రభుత్వం అవినీతి అరాచకాలను ప్రజల గమనిస్తున్నారని ప్రజలుతగిన బుద్ధి చెప్తారని . చంద్రబాబు నాయుడుకి తక్షణం మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచిన నేపథ్యంలో జైల్లో చంద్రబాబు నాయుడుకు కనీస వసతులు కల్పించడం లేదదన్నారు. 14 ఏళ్లు సీఎంగా చేసిన వ్యక్తి, జెడ్ కేటగిరి ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యం పట్ల రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారులు నిర్లక్ష్యంవహిస్తున్నారనిమండిపడ్డారు. రాజమండ్రిలో టిడిపి మేనిఫెస్టో విడుదల చేయడంతో ప్రజల్లో టిడిపి చొచ్చుకుపోయిందని, ప్రభుత్వ వ్యతిరేకత, టీడీపీ మినీ మేనిఫెస్టోతో జగన్మోహన్ రెడ్డి ఖంగుతిన్నాడని, ఇక ఓటమి తప్పదనే చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు అని అన్నారు. రాజమండ్రి జైల్లో ఉన్న చంద్రబాబు స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. 34 రోజులు పాటు ఎన్ని ఇబ్బందులు వచ్చినా సరే దృఢమైన విశ్వాసంతోనే ఉన్నారని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని, దేశమంతా నిరసన దీక్షలతో మారుమోగుతోందని అన్నారు. అదే సమయంలో ప్రతి ఇంటికి టిడిపి ప్రభుత్వం చేసే మేలు తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ప్రపంచమంతా చంద్రబాబు ఆరోగ్య మీద ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆవేదన చెందారు. టీడీపీ శ్రేణులు పిలుపునిస్తున్న నిరసనలలో అన్ని ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావడమే ఇందుకు నిదర్శనం అని అన్నారు. చంద్రబాబు, టీడీపీ నాయకులపై జరుగుతున్న కుట్రలు, కుతంత్రాలను అన్ని ప్రాంతాల ప్రజలు గమనిస్తున్నారని, జగన్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారని, రాబోయే ఎన్నికల్లో వైసీపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయం అని అన్నారు. చంద్రబాబుకు ఏం జరిగినా దానికి వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి బాధ్యుడు అని అన్నారు. కోర్టులపై తమకు నమ్మకం ఉందని త్వరలోనే చంద్రబాబుకు న్యాయం జరుగుతున్న విశ్వాసాన్ని వ్యక్తం ఆయన చేశారు. చంద్రబాబుపై ఉన్న అక్రమ కేసులు అన్నీ కూడా వీగిపోయి త్వరలోనే కడిగిన ముత్యంలా బయటికి వస్తారని జలీల్ అహ్మద్ అన్నారు. చంద్రబాబు అనారోగ్యంపై హెల్త్ బులెటిన్ విడుదల చేయకుండా, ఆయన అనారోగ్యాన్ని చులకన చేసేలా.. వైసీపీ పార్టీ అగ్రశ్రేణి నాయకులు చంద్రబాబు జైలుకెళ్ళిన తర్వాత బరువు పెరిగారని, ఒక చిన్న టాబ్లెట్ వేసుకుంటే నయమయ్యే రోగమని ఆయన అనారోగ్యంపై చులకనగా, వ్యంగ్యంగా, వెటకారంగా స్పందించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. చంద్రబాబు ఆరోగ్య స్థితిగతులపై ఆయన రెగ్యులర్ గా పర్సనల్ చెకప్ చేయించుకునే వైద్యులకే అవగాహనా ఉంటుందని, వారి ద్వారా పరీక్షలు చేయించాలని, ప్రైవేట్ వైద్యులచే మెరుగైన వైద్య సాయం, వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేసారు.

# జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిన లాస్యశ్రీ కి అభినందనలు తెలిపి,

- జ్ఞాపిక ను అందించిన వీవర్స్ ఫెడరేషన్ నాయకులు



**వరదాయపాలెం ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** ఢిల్లీలో ఎన్ సి సి క్యాడట్ గన్ షూటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన జట్టు సభ్యురాలు మన్నె లాస్యశీ ని తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం లోని వారి స్వగృహం నందు వీవర్స్ ఫెడరేషన్ నాయకులు కలిసి సత్కరించి,జ్ఞాపికను,ఆశీస్సులు అందించి,అభినందనలు తెలిపారు. వీవర్స్ ఫెడరేషన్ లో భాగస్వామ్యమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ వీవర్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నాప కుమారస్వామి,మన్నెముద్దు శ్రీనివాసులు,గుత్తి త్యాగరాజు,కన్నా వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని,వరదయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థిని మన్నె లాస్య శ్రీ తల్లిదండ్రులు మన్నె ఋష్యేంద్రబాబు-మన్నె భాగ్యేశ్వరి దంపతులను అభినందించి,బిడ్డను ప్రోత్సహించిన విధానంను ప్రశంసించారు. తమ బిడ్డ వ్యక్తిత్వ వికాసం కోసం మాత్రమే ఎన్సిసిలో చేరడానికి ప్రోత్సహించామని, తర్వాత ఆమె ప్రతిభకు అండగా నిలబడ్డామని తల్లిదండ్రులు వీవర్స్ ఫెడరేషన్ ప్రతినిధులకు తెలిపారు. పుట్టిన ఊరుకు, తల్లిదండ్రులుకు,గురువులకు మంచి పేరుకు తీసుకొని రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇందుకు సహకరించిన ఎన్సిసి అధికారులకు,పాఠశాల అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు. సామాన్య చేనేత కుటుంబం నుండి దేశ రాజధాని ఢిల్లీ స్థాయి వరకు చేరుకుని తన ప్రతిభను కనబరచిన విద్యార్థిని మన్నే లాస్యశ్రీ లాంటి వారు ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శకమని,అలాంటి వారిని గుర్తించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందని, రాష్ట్ర,జాతీయ,స్థాయిలో ప్రతిభ కనబరిచే వారికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటుందని వీవర్స్ ఫెడరేషన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నె హేమంత్ కుమార్,చిన్నారులు పర్ణిక,డాలిప్రియ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న ఆదివారం 15 అక్టోబరు 2023

# ప్రజాధికారి ఆర్డీవో కిరణ్ కుమార్ పై అసత్య ఆరోపణలు మానుకోండి

- తిరుపతి జిల్లా సేవాదళ్ కార్యదర్శి కందలి మురళి రెడ్డి హితవు
- పని చేసే అధికారి పై అసత్య ఆరోపణలు మానుకోండి
- ఎవరూ మంచి చేస్తారో.. ఎవరూ మోసం చేస్తారో ప్రజలకు తెలుసు
- గూడూరు నియోజకవర్గం ప్రజలు తెలివైన వారు
- ఆర్డీవో తప్పు చేసి ఉంటే ఆధారాలు తో బయట పెట్టలేదే
- అసత్యపు ప్రచారాలు ప్రజలు నమ్మరులి
- తిరుపతి జిల్లా సేవాదళ్ కార్యదర్శి కందలి మురళి రెడ్డి



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు డివిజనల్ అధికారి కిరణ్ కుమార్ పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలకు ఆశ జ్యోతిగా ఉంటూ సామాన్య ప్రజలకు సేవ చేస్తూ అన్ని సమస్యలు పరిష్కరిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న ఆర్డీవో కిరణ్ కుమార్ పై గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు చేసిన ఆరోపణలు అవాస్తమని తిరుపతి జిల్లా సేవా కార్యదర్శి కందలి మురళి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఓ ప్రకటన లో..మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను అన్ని వర్గాల ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తున్నటువంటి ఆర్డీవో కిరణ్ కుమార్ పై గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు ఆరోపణలు చేస్తున్నారంటే అది అన్న హజారే అవినీతికి పాల్పడినట్లు గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ స్మగ్లింగ్ అరికట్టాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఉందని గూడూరు డివిజన్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు పంతం పక్కనపెట్టి గూడూరు డివిజన్ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అదేవిధంగా సేవా కార్యక్రమా లు చేయాలని అలాకాకుండా రాజకీయ దురుద్దేశంతో ఆర్డీవో కిరణ్ కుమార్ పై అసత్య ఆరోపణలు చేయడం సరి కాదని ప్రజలు వాపోతున్నారు పేదలకు మంచి చేసే ప్రభుత్వ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందచేసే ఆర్డిఓ పై ఇలాంటి చోచినీమైన ఆరోపణలు చేయడం సబబు కాదని ఆయన తెలియజేశారు.

# అర్చకులు, పురోహితులకు స్వయంపాకం వితరణం



**కోట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా, కోట మండలం, సిద్ధవరం గ్రామంలోని శ్రీ కళ్యాణ రామాలయంలో మహాలయ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతులు వారి కుమారులు కుమార్తె మధు కిరణ్ రెడ్డి, లావణ్యల ఆర్థిక సౌజన్యంతో 20 మంది అర్చకులు,పురోహితులు, దానాలు తీసుకునే స్వాములకు సంస్థ ప్రతినిధి, తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు, అతిథుల చేతుల మీదుగా ఫలసరుకులు, కూరగాయలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న దువ్వూరు మధుసూదన్ రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ ధార్మిక లోకంలో ఎంతో సేవ చేస్తూ ఆర్థికంగా వెనుకబడిన అర్చకత్వం, పురోహితాన్ని కులవృత్తిగా స్వీకరించిన బ్రాహ్మణ కుటుంబాలకు ఎంతో కొంత సహాయం చేయాలని పెద్ద మనసుతో 70 వేల రూపాయల విలువచేసే స్వయంపాకం అందజేసిన దాతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చక స్వామి, జ్యోతిష్య ప్రముఖ్ పురస్కార గ్రహీతలు వాకాని కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మహాలయ అమావాస్య నాడు చేసే ఫలితం ఎన్నో రెట్లు అధిక ఫలితాన్నిస్తుందని, దాతలనే కాకుండా స్వీకరించిన వారికి కూడా పుణ్యఫలం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట ,వాకాడు, సైదాపురం, చిట్టమూరు మండలాల నుండి అర్చకులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బ్రాహ్మణ కుటుంబాలకు, పాల్గొన్న భక్తులకు శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో సంస్థ మహిళా ప్రతినిధి దీవి వంశీ ప్రియ, సుప్రియ, సాకేత శ్రీనివాస్, లక్ష్మీ కుమారి, ముసునూరు సురేంద్ర రెడ్డి, సునీల్, శ్రీరామసేన సభ్యులు గురు ప్రసాద్, శివకుమార్, నరేష్, రూపేష్ ,సుబ్రహ్మణ్యం, సాయిబాబు, విజయ్, శ్రీ వాణి ,శేషమ్మ ,రాజా తదితరులు పాల్గొన్నారు.

# సింహా గర్జన గోడపత్రికల ఆవిష్కరణ



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నూర్ భాషాల ఆశయ సాధనాల కోసం అక్టోబర్ 29 వ తేది ఆదివారం సాయంత్రం గుంటూరులోని ఆంధ్ర ముస్లిం కాలేజీ రాష్ట్ర నూరుబాషా సంఘము ఆధ్వర్యంలో సింహగర్జన సభను పురస్కరించుకుని శనివారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సలీమ్ భాయ్ మాట్లాడుతూ సింహ గర్జన సభకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి నూర్ బాషా ప్రతినిధులు, నూరుబాషా సోదరులు, మహిళలు హాజరవుతున్నారని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని అన్ని మండలాల నాయకులు, నగర, జిల్లా, మహిళా, యూత్ కమిటీ, రాష్ట్ర నాయకులందరూ హాజరై ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. చట్ట సభలలో నూర్ బాషాలకు అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే, ఎంపి సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మైనారిటీ పదవులలో వర్గీకరణ దామాషా ప్రకారం నూర్ బాషాలకు పదవులు కేటాయించాలన్నారు. చట్ట సభలలో ఏ పార్టీ ఐతే సూరు బాషాలకు అవకాశం ఇస్తుందే ఆ పార్టీకిహే సంపూర్ణ మద్దతు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ దిల్ షార్, గూడూరు మండల అధ్యక్షులు షేక్, చాంద్ బాషా, గూడూరు యూత్ అధ్యక్షులు షేక్ బాబా బాయ్, గూడూరు యూత్ ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీమ్, షేక్. జిలాని, షేక్ ఖాదర్ బాబా, షేక్. ఖయ్యుమ్, టైలర్ షేక్ చాంద్ బాషా, షేక్. సుబాన్, షేక్ దూది నజీర్, షేక్, ఖాదర్ బాషా, షేక్ సలీమ్, షేక్ జైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# కమనీయం.. శ్రీ శ్రీనివాసుని కళ్యాణ వైభోగం

- శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరాలయంలో వేడుకగా కళ్యాణోత్సవం
- ఉభయకర్తలుగా ఎంపీపీ పద్మప్రియ దామోదర్ రెడ్డి దంపతులు

**వరదయ్య పాలెం ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) :** శ్రీ వేంకటేశ్వరస్వామికి ప్రీతికరమైన పెరటాసి మాసం నాలుగో శనివారం పురస్కరించుకుని వరదయ్యపాలెంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీనివాసుని కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నాలుగో శనివారం సందర్భంగా ఆలయం భక్త జనసందోహంతో కిక్కిరిసింది. ఆలయ ధర్మకర్త వేలా సుందరం ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉభయకర్తలు ఎంపీపీ పద్మప్రియ దామోదర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నవ వదూ వరులైన శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీనివాసుని కల్యాణోత్సవాన్ని వేదపండితులు మధుసూదనశర్మ మోహనాచార్యులు నిరంజనచార్యుల వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ కనులపండువగా నిర్వహించారు. ఆలయంలో భక్తులకు స్వామివారి ప్రసాదాలను పంపిణీ చేశారు. కల్యాణం అనంతరం స్వామివారు అమ్మవార్ల కళ్యాణ పసుపుతాడు మంగళ సూత్రాలని మహిళలకి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నా, వరదయ్యపాలెం ఉప సర్పంచ్ చంద్రబాబు,వరదయ్యపాలెం భారత్ గ్యాస్ ఏజెన్సీ అధినేత వెంకటేశ్వర్లు,అమరాన్ బ్యాటరీ షాప్ ఓనర్ ఉదయ్ కుమార్,శేఖర్ మెడికల్ షాప్ ఓనర్ శేఖర్,ప్రదీప్ రెడ్డి, పార్థసారథి రెడ్డి, బాబు,పాలకమ%శీ%డలి సభ్యులు పాల్గొన్నారు

# పేట్రేగిపోతున్న మైనింగ్ మాఫియా

- సైదాపురం మండలం పెరుములపాడు లో విచ్చలవిడిగా తవ్వకాలు
- పేట్రేగిపోతున్న మైనింగ్ మాఫియా ఆగడాలు.
- మనల్ని ఎవరు ఆపేది ఆపితే అంతే సంగతి
- పట్టీ పట్టనట్టు చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- మైనింగ్ మాఫియా నుండి సైదాపురం మండలాలకు విముక్తి ఎప్పుడు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సైదాపురం మండలం పెరుములపాడు లో ఇటీవల జరిగిన దాడుల్లో ఆరు హిటాచిలను స్వాధీనం చేసుకోవడం తెలిసిన విషయమే కానీ మళ్ళీ అక్కడే అదే ప్రాంగణంలో హిటాచి తో పనులు సాగించడం లారీలు లోడ్లు ఎత్తుకుపోవడం ఏంటి అసలేం జరుగుతుంది అధికారులు ఏం చేస్తున్నారు? పట్టీ పట్టనట్టు ఎందుకు ఉంటున్నారు స్వాధీనం చేసుకున్న హిటాచీలు ఏమయ్యాయి ఎక్కడికి వెళ్లాయి మళ్లీ అదే ప్రాంగణంలో హిటాచిలతో పనులు జరుగుతుంటే ఏ అధికారి పట్టించుకోపోవాడానికి కారణాలేంటి అంటూ సైదాపురం మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ప్రజాప్రశ్న ఆదివారం 15 అక్టోబరు 2023

# హనుమాన్ జెండాకు సందర్శించిన ఎమ్మెల్యే వెలగపల్లివరప్రసాద్

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** తిరుపతి జిల్లా గూడూరు పట్టణం లోని అరుంధతీయ వాడలో ఏర్పాటు చేసిన హనుమాన్ జెండాకు అక్కడ యూత్ ఆహ్వానం మేరకు, విచ్చేసి ఆంజనేయ స్వామి జెండా ను దర్శించి టెంకాయ కొట్టి న గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు.లోమనుబోలు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హనుమాన్ జెండా ను సందర్శించి దేవుని కి టెంకాయ కొట్టి దేవుని ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వరప్రసాద్ రావు. అక్కడ సతీష్ రెడ్డి ఏర్పాటు చేసిన,సినిమా ఆర్కెస్ట్రా డాన్స్ ప్రోగ్రామ్ ను తిలకించారు.డిజె పాటలకు డాన్స్ వేస్తున్న యువత తో కలిసి కొంచం సేపు ఆనందించారు. తూర్పు వీధిలో ఏర్పాటు చేసిన హనుమాన్ జెండాకు అక్కడ యూత్ ఆహ్వానం మేరకు, విచ్చేసి ఆంజనేయ స్వామి జెండా ను దర్శించి టెంకాయ కొట్టి న గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు. ఎమ్మెల్యే వెంట వైసీపీ నాయకులు మనుబోలు సతీష్ రెడ్డి, అనీష్ నాయుడు, అశోక్ యాదవ్,మహేంద్ర గూడూరు మండలం ఎంపీపీ గురవయ్య, కొట్టు అశోక్, గారా ధనుంజయ రావు, వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అడుగడుగునా యువతీ యువకులు ఎమ్మెల్యే తో సెల్ఫీ దిగడానికి పోటీ పడగా ఎంతో సహనం తోఎమ్మెల్యే వారితో సెల్ఫీ దిగారు. గూడూరుపట్టణ, రూరల్, మరియు చాలా ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఉండేలా మంచి భవిష్యత్తు ప్రసాదించాలని ఆంజనేయస్వామి ని ఎమ్మెల్యే వేడుకొన్నారు. అలుపు అనేది లేకుండా ప్రతీ జెండాను సందర్శించి హనుమాన్ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు.ఆయన వెంట నాయకులు మహేంద్ర గూడూరు మండలం ఎంపీపీ గురవయ్య, కొట్టు అశోక్ పాల్గొన్నారు.





## పద్మనాభ రెడ్డికి రామ్ కుమార్ రెడ్డి ఘన నివాళులు

**వాకాడు ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** వైకాపా సీనియర్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి సోదరుడు, స్వర్గీయ డాక్టర్ నేదుర రమల్లి పద్మనాభ రెడ్డి కి జనార్దన్ రెడ్డి పెద్ద కుమారుడు, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు,వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు.శనివారం పద్మనాభ రెడ్డి ఉత్తర క్రియలు కావడం తెలిసిందే, ఈ నేపథ్యంలో రామ్ కుమార్ రెడ్డి పద్మనాభరెడ్డి గృహం వద్ద వచ్చిన వారిని పలకరిస్తూ పెదనాన్న అయినా పద్మనాభరెడ్డి స్మృతులను గుర్తు తెచ్చుకుంటున్నట్లు కనపడినది. దివంగత పద్మనాభ రెడ్డికి నివాళులర్పించిన ప్రముఖుల లో ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ ఎం. మురళీధర్, వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి, వాకాడు మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, కల్లూరు సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయ్ భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి రౌతు రామకృష్ణ, జేఏసీ కన్వీనర్ ఏనుగు సుధాకర్ నాయుడు, మాజీ ఎంపీపీ వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వాకాడు గ్రామపంచాయతీ ఉప ప్రథమ పౌరుడు పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వైకాపా నాయకులు, ఎన్.బి.కె.ఆర్ విద్యాసంస్థల అధ్యాపకులు ,సిబ్బంది, గూడూరు సులూరుపేట,వెంకటగిరి నియోజకవర్గాలకు చెందిన వైకాపా నాయకులు, పద్మనాభ రెడ్డి అభిమానులు, బంధుమిత్రులు,ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# తిరుపతి జిల్లా నూతన కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ గా పంటా శ్రీనివాసులు రెడ్డి







**గూడూరు ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) :** తిరుపతి జిల్లా నూతన కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ గా పంటా శ్రీనివాసులు రెడ్డి ని నియమించిన జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు.మల్లికార్జున్ కార్ గే . ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కేసి వేణుగోపాల్ ఎంపీ ,ఉత్తర్వులును విడుదల చేశారు .ఈ సందరభంగా మాజీ ఎంపీ డాక్టర్ చింతామోహన్ కి ఎపి కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు కి సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరా రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఏడు నియోజకవర్గంలలో పార్టీని బలోపేతం చేయుటకు చింతా మోహన్ నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తానని పంట శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూల చంద్రశేఖర్ ,నెహెమ్యా, పార్వతయ్య ,తాజుద్దీన్ ,నాగభూషణం, శంకరయ్య ,మూర్తి వేమయ్య ,భాస్కర్ రెడ్డితదితరులు పాల్గొని అభినందించారు.